### బిసి మహాసభ సందర్భంగా

# బెజవాడలో ట్రాఫిక్ మళ్లింపులు

## రేపు ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు

**విజయవాడ క్రైం,డిసెంబరు 5,ప్రభాతవార్త** ఈ నెల 7న ఇందిరాగాంధీ స్టేడియంలో జరిగే బిసి మహాసభ కార్యక్రమం సందర్భంగా వివిధ జిల్లాల నుండి వచ్చే వాహానాలను మళ్ళించనున్నామని విజయవాడ సిపి క్రాంతి రాణా టాటా పేర్కొన్నారు.

హైదరాబాద్ నుండి విశాఖపట్నం,విశాఖ నుండి హైదరాబాద్ వైపుకు వెళ్ళే భారీ,మధ్య తరహా రవాణా వాహనాల రాకపోకల మళ్లింపులు:

+వాహనాలను ఇబ్రహీంపట్నం వద్ద నుండి జి.కొండూరు,మైలవరం, నూజివీడు, హనుమాన్ జంక్షన్ వైపుకు ఇరువైపులా మళ్ళించ బడతాయని స్పష్టం చేశారు.



విశాఖ నుండి చెన్నై,చెన్నై నుండి విశాఖ వైపుకు భారీ, మధ్యతరహా వాహానాల రాకపోకల మళ్ళింపులు:

+వాహనాలను హనుమాన్ జంక్షన్ బైపాస్ మీదుగా గుడివాడ, పామర్రు, అవనిగడ్డ, రేపల్లె,బాపట్ల, చీరాల, త్రోవగుంట, ఒంటోలు జిల్లాల మీదుగా ఇరువైపులా మళ్ళించనున్నా మన్నారు. గుంటూరు నుండి విశాఖ,విశాఖ నుండి గుంటూరు వైపుకు భారీ,మధ్య తరగతి వాహానాల రాకపోకల మళ్ళింపులు:

+గుంటూరు నుండి విశాఖపట్నం వెళ్లే వాహానాలను బుడంపాడు వద్ద,తెనాలి,వేమూరు,కొల్లూరు,వెల్లటూరు జంక్షన్,పెనుమూడి బ్రిడ్జి మీదుగా అవనిగడ్డ,పామర్రు,గుడివాడ,హనుమాన్‌జంక్షన్ మీదుగా విశాఖకు ఇరువైపులా మళ్ళిస్తామన్నారు.

చెన్నై నుండి హైదరాబాద్,హైదరాబాద్ నుండి చెన్నై వైపుకు భారీ,మధ్యతరహా రవాణా వాహానాల రాకపోకలు:

చెన్నై నుండి హైదరాబాద్ వైపుకు వెళే వాహానాలు మేదరమెట్ల,అద్దంకి,పిడుగురాళ్ళ,నడకుడి,మిర్యాలగూడ,నల్గొండ,నార్కట్‌పల్లి మీదుగా హైదరాబాద్‌కు వెళ్ళాలని పేర్కొన్నారు.

బెజవాడలో వాహానాల రాకపోకల మళ్ళింపులు:

+విశాఖ నుండి వచ్చే ఆర్టీసి బస్సులు రామవరప్పాడు రింగు,మహానాడు జంక్షన్,నోవోటెల్ హోటల్ వద్ద బెంజి సర్కిలు పాత ఫ్లై ఓవర్ మీదుగా,స్క్రూబ్రిడ్జి,వారధి జంక్షన్ నుండి పియన్‌బిఎస్‌కు వెళ్ళాలని తెలిపారు.

+మచిలీపట్నం నుండి వచ్చే ఆర్టీసి బస్సులు తాడిగడప నుండి 100 అడుగుల రోడ్డు,ఎనికేపాడు,ప్రసాదంపాడు,రామవరప్పాడు రింగు,మహానాడు జంక్షన్,నోవోటెల్ హోటల్ వద్ద బెంజి సర్కిలు పాత ఫ్లై ఓవర్ మీదుగా స్క్రూబ్రిడ్జి,వారధి జంక్షన్ నుండి పియన్‌బియస్‌కు వెళ్ళాలని తెలిపారు.

+పియన్‌బియస్ నుండి విశాఖ వెళ్ళే ఆర్టీసి బస్సులు,పిసిఆర్ జంక్షన్,ప్రకాశం విగ్రహం జంక్షన్,కుడివైపుకు తిరిగి,పాత గవర్నమెంట్ ఆస్పత్రి రోడ్డు,ఏలూరు లాకులు,జియస్‌రాజు రోడ్డులో సీతన్నపేట సిగ్నల్ జంక్షన్ వద్ద నుండి బిఆర్టీస్ రోడ్డులో శారద కళాశాల జంక్షన్,ఫుడ్ జంక్షన్,పడవల రేవు జంక్షన్,గుణదల,రామవరప్పాడు రింగ్,విశాఖ వైపుకు వెళ్ళాలని తెలిపారు.

+పియన్‌బిఎస్ నుండి మచిలీపట్నం,గుడివాడ వెళ్ళే ఆర్టీసి బస్సులు పిసిఆర్ జంక్షన్ ఆర్టీసి వై జంక్షన్,చల్లపల్లి బంగ్లా,హనుమాన్‌పేట,ఏలూరు లాకులు,రామవరప్పాడు రింగ్ వద్ద నుండి ఎనికేపాడు జంక్షన్ వద్ద నుండి తాడిగడప 100 అడుగుల రోడ్డు మీదుగా వెళ్ళాలని పేర్కొన్నారు.

+బెంజి సర్కిల్ నుండి బందరు రోడ్డు మీదాఉగా పిసిఆర్ వైపుకు వెళ్ళే ఆర్టీసి సిటీ బస్సులు బెంజి సర్కిల్ నుండి ఫకీరుగూడెం జంక్షన్,స్క్రూబ్రిడ్జి,వారధి జంక్షన్,పియన్‌బియస్‌కు చేరుకోవాలన్నారు.

+పియన్‌బిస్ సిటీ బస్ టెర్మినల్ నుండి ఇబ్రహీంపట్నం వెళ్ళే సిటీ బస్సులు పియన్‌బియస్ మధ్య గేటు నెం.5 నుండి రాజీవ్ గాంధీ పార్క్,కనకదుర్గా ఫ్లై ఓవర్,స్వాతి జంక్షన్ నుండి ఇబ్రహీంపట్నం వైపుకు వెళ్ళాలని తెలిపారు.

+బెంజి సర్కిల నుండి బందరు రోడ్డపై పోలీస్ కంట్రోల్ రూం వరకు,పోలీస్ కంట్రోల్ రూం నునండి బెంజి సర్కిల్ వరకు బిసి గర్జనకు వచ్చే వాహానాలు తప్ప ఏ విధమైన ఇతర వాహానాలను అనుమతించమని, రూట్ నెం.5లో బిసి మహాసభకు వచ్చే వాహానాలను మాత్రమే అనుమతిస్తామని ఆయన స్పష్టం చేశారు.

+విజయవాడ ఏలూరు రోడ్డు సీతారామపురం సిగ్నల్ జంక్షన్(దీప్తి జంక్షన్) నుండి ఆర్‌టిపి జంక్షన్ వరకు (ఈట్ స్ట్రీట్ వైపుకు) బిసి మహాసభకు వచ్చే వాహానాలను మాత్రమే అనుమతిస్తామన్నారు.

+విజయవాడ శిఖామణి సెంటర్ నుండి చుట్టుగుంట సెంటరు,వాటర్ ట్యాంక్ రోడ్డు లోనికి బందరు రోడ్డు వైపుకు ఏ విధమైన వాహానాలను అనుమతించమని పేర్కొన్నారు.

పార్కింగ్ వివరాలు:

+మంత్రులు,యంపిలు,యంఎల్ఏలు,యంయల్‌సిలు,బిసి కార్పొరేషన్ చైర్మన్ల కార్లు సిటీ ఆర్మ్‌డ్ రిజర్వ్ గ్రౌండ్‌లో పార్కింగ్ చేసుకోవాలని,ఎన్టీఆర్ జిల్లా,కృష్ణాజిల్లా నుండి వచ్చే బస్సులు పిడబ్ల్యుడి గ్రౌండ్‌లోను,గుంటూరు,పల్నాడు,బాపట్ల,ప్రకాశం,పొట్టి శ్రీరాములు నెల్లూరు,తిరుపతి,చిత్తూరు,అన్నమయ్య,వైఎస్ఆర్,నంద్యాల జిల్లాల నుండి వచ్చే బస్సులు సిద్ధార్థ పబ్లిక్ స్కూలు గ్రౌండ్ లోను,కర్నూలు,అనంతపురం,శ్రీ సత్యసాయి జిల్లాల నుండి వచ్చే బస్సులు సిద్ధార్థ మేనేజ్‌మెంట్ గ్రౌండ్ లోను,పార్వతీపురం,మన్యం,అల్లూరి సీతారామరాజు,విశాఖ,అనకాపల్లి,కాకినాడ,తూర్పు గోదావరి, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ,పశ్చిమ గోదావరి,ఏలూరు జిల్లాల నుండి వచ్చే బస్సులు బిఆర్‌టిఎస్ రోడ్డులో పార్కింగ్ చేసుకోవాలన్నారు.

+మంత్రులు,యంపిలు,యంయల్ఏలు,యంయల్‌సిలు,బిసి కార్పొరేషన్ చైర్మన్ల కార్లు ఇందిరా గాంధి స్టేటడియం ఎదురుగా ఉన్న పోలీస్ గ్రౌండ్‌లో పార్కింగ్ సదుపాయాన్ని కల్పించామని, పోలీస్ కమీషనర్ కార్యాలయం సమీపంలోని సిఎస్ఐ చర్చిలో కూడ పార్కింగ్ సదుపాయం కల్పించామని తెలిపారు.

+హైదరాబాదు నుండి వచ్చే కార్యకర్తలు బస్సులు,ఆటోలు కనకదుర్గా ఫ్లై ఓవర్ మీదుగా వచ్చి పియన్‌బియస్,కృష్ణలంక పోలీస్‌స్టేషన్,బందరు కాలువ వంతెన దాటిన తర్వాత బందర్ లాకుల సెంటర్,రాఘవయ్య పార్క్ జంక్షన్,డిసిపి బంగ్లా,స్టేట్ గెస్ట్ హౌస్ మధ్యలో దిగి,వారి వాహానాలను స్వరాజ్య మైదానంలో పార్కింగ్ చేసుకోవాలన్నారు.

+మచిలీపట్నం,గుడివాడ వైపు నుండి వచ్చే కార్యకర్తల బస్సులు బెంజి సర్కిలు,బందరు రోడ్,డివి మేనార్ జంక్షన్,వెటర్నరీ జంక్షన్,దండమూరి రాజగోపాలరావు ఇండోర్ స్టేడియం వద్ద కార్యకర్తలను దింపి, బస్సులను స్వరాజ్య మైదానంలో పార్క్ చేసుకోవాలని తెలిపారు.

+గుంటూరు వైపు నుండి వచ్చే కార్యకర్తల బస్సులు కనకదుర్గా వారధి,నేతాజీ బ్రిడ్జి జంక్షన్,స్క్రూబ్రిడ్జి,బెంజి సర్కిలు నుండి ఎడమ వైపుకు బందర్ రోడ్ లోకి ప్రవేశించి వెటర్నరీ జంక్షన్ వరకు వచ్చి అక్కడ దిగి వారి వాహానాలను నేతాజీ బ్రిడ్జి జంక్షన్,స్క్రూబ్రిడ్జి,బెంజి సర్కిలు,నిర్మలా జంక్షన్,పిన్నమనేని పాలి క్లినిక్ రోడ్,సిద్ధార్థ పబ్లిక్ స్కూలు గ్రౌండ్ నందు పార్క్ చేసుకోవాలన్నారు.

+గుంటూరు వైపు నుండి వచ్చే కార్యకర్తల బస్సులు కనకదుర్గా వారధి,నేతాజీ బ్రిడ్జి జంక్షన్,స్క్రూబ్రిడ్జి,బెంజిసర్కిల్ నుండి ఎడమ వైపుకు తిరిగి బందరు రోడ్ లోకి ప్రవేశించి వెటర్నరీ జంక్షన్ వరకు వచ్చి అక్కడ దిగి కుడి వైపుకు తిరిగి బందర్ రోడ్‌లో పివిపి జంక్షన్ వద్ద ఎడమ వైపుకు తిరిగి ఆర్ఆర్ దర్బార్ వద్ద కుడి వైపుకు తిరిగి సిద్ధార్థ పబ్లిక్ స్కూలులో పార్క్ చేసుకోవాలన్నారు.

+విశాఖ వైపు నుండి వచ్చే బస్సులు రామవరప్పాడు రింగ్ వద్ద కుడి వైపుకు తిరిగి గుణదల మీదుగా పడవల రేవు,చుట్టుగుంట,దీప్తి జంక్షన్ వద్ద ఎడమ వైపుకు తిరిగి,పుష్పహోటల్,రెడ్ సర్కిల్,శిఖామణి సెంటర్ మధ్యలో స్టేడియం గేటు నెం.5 వద్ద వాహానాలను దిగి,వారి వాహానాలను శిఖామణి సెంటరు వద్ద ఎడమకు తిరిగి మెట్రో జంక్షన్,చుట్టుగుంట పడవల రేవు,గుణదల,ఇయస్ఐ రోడ్డు కటింగ్ వద్ద యు టర్న్ తీసుకొని ఇయస్ఐ బస్టాప్ వద్ద ఎడమకు తిరిగి డెంటల్ కాలేజి రోడ్డు,లయోలా కళాశాల మెయిన్ గేటు నుండి కళాశాల మైదానంలో పార్క్ చేసుకోవాలన్నారు.

+తూరు ్ప,పశ్చిమ గోదావరి వైపు నుండి వచ్చే బస్సులు రామవరప్పాడు రింగ్ వద్ద కుడి వైపుకు తిరిగి గుణదల మీదుగా పడవల రేవు,చుట్టుగుంట దీప్తి జంక్షన్ వద్ద ఎడమ వైపుకు తిరిగి పుష్పహోటల్,రెడ్ సర్కిల్,శిఖామణి సెంటరు మధ్యలో స్టేడియం గేట్-5 వద్ద వాహానాలు దిగి,వారి వాహానాలను శిఖామణి సెంటరు వద్ద ఎడమకు తిరిగి మెట్రో జంక్షన్,చుట్టుగుంట,అల్లూరి సీతారామరాజు వంతెన,గులాబీతోట టర్నింగ్,మధురానగర్ జంక్షన్ వద్ద బిఆర్టీయస్ రోడ్డులో పార్క్ చేసుకోవాలన్నారు.

+108 అంబులెన్స్,ఇతర అత్యవసర వాహానాలు నగరంలో ఏ మార్గంలోనైనా వెళ్ళవచ్చిన వాటిని అనుమతించాలని సిబ్బందికి ఆదేశాలిచ్చామన్నారు.


బిసి మహాసభకు వచ్చిన ఏ వాహానాలను నగరంలోని రోడ్లపై నిలపకుండ,ప్రజల రాకపోకలకు అసౌకర్యం కల్గకుండా చూడాలని ఆయన సూచించారు.

# ప్రజలకు 40 కోట్ల ' సంకల్ప్ సిద్ధి' టోపీ

## కూపీలాగుతున్న పోలీసులు

**అనంతపురం, డిసెంబర్ 5 ప్రభాతవార్త బ్యూరో** అత్యాశకు పోయి.. ఆశ దోశ అప్పడం.. వడ అన్న చందంగా సంకల్ప సిద్ది మోసం తయారైంది. మా వద్ద పెట్టుబడి పెట్టండి.. తిసిన వారితో పెట్టుబడి పెట్టించండి. మీకు రెట్టింపు డబ్బులు బంగారం.. స్థలాలు.. ఎర్రచందనం వృక్షాలు.. కమిషన.. బహుమతులు.. నిత్యావసరాలు.. ఇలా ఎన్నెన్నో ప్రయోజనాలు.. అని వల విసిరారు. అయ్యవార్ల దగ్గరి నుంచి ఆటో డ్రైవర్ల వరకూ అందరూ ఆ మాటలను నమ్మారు. సంకల్ప్ సిద్ది ఉచ్చులో పడి ఒక్క కళ్యాణదుర్గం ప్రాంతంలోనే ఏకంగా రూ.40 కోట్లు పోగొట్టుకున్నారు. ఆ సంస్థ బోర్డు తిప్పేయడంతో వందల మంది బాధితులు లబోదిబో మంటున్నారు. కళ్యాణదుర్గంలో 3వేలకుపైగా బాధజతులు నిలువునా మునిగి.. మా వద్ద పెట్టుబడి పెట్టండి.. తెలిసిన వారితో పెట్టుబడి పెట్టించండి.. మీకు రెట్టింపు డబ్బులు.. బంగారం.. స్థలాలు.. ఎర్రచందనం వృక్షాలు.. కమిషన్.. బహుమతులు.. నిత్యావసరాలు.. ఇలా ఎన్నెన్నో ప్రయోజనాలు.. అని వల విసిరారు. అయ్యవార్ల దగ్గరి నుంచి ఆటో డ్రైవర్ల వరకూ అందరూ ఆ మాటలను నమ్మారు. సంకల్ప్ సిద్ది ఉచ్చులోపడి ఒక్క కళ్యాణదుర్గం ప్రాంతంలోనే ఏకంగా రూ.40 కోట్లు పోగొట్టుకున్నారని బాధితులు వాపోతున్నారు. ఆ సంస్థ బోర్డు తిప్పేయడంతో వందల మంది బాధజతులు లబోదిబోమంటున్నారు. కొందరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మరికొందరు అవమానాన్ని దిగమింగుకుని.. గుంభనంగా ఉన్నారు. సంకల్ప సిద్ది ఈ మార్ట్ దెబ్బకు పేద, మధ్య తరగతి వారు ఏళ్ల తరబడి కష్టపడి సంపాదించిన సొమ్మును రోజుల వ్యవధిలో కోల్పోయారు. ఇప్పుడు ఎక్కడ చూసినా.. ఆ చైన లింక్ మోసం గురించే చర్చ జరుగుతోంది. బాధితులను కదిలిస్తే కన్నీరు కనిపిస్తోంది. సంకల్ప్ సిద్ది ఈ-మార్ట్ ప్రైవేట్ లిమిటెడ్.. కళ్యాణదుర్గంలో ఓ ఉపాధ్యాయుడి ద్వారా తొలి అడుగు వేసింది. ఆయన దీన్ని తెరమీదకు తెచ్చాడు. మొదట మరో ఉపాధ్యాయుడికి ఈ వషయం చెప్పాడు. ఆయన పట్టణంలో పలువురికి అవగాహన కల్పించే పని పెట్టుకున్నాడు. మరో ఉపాధ్యాయుడు వీరికి తోడయ్యాడు. చివరికి ముగ్గురూ ఏకమయ్యారు. మీరు డబ్బులు కట్టండి.. మాదీ గ్యారెంటీ. కావాలంటే ప్రామిసరీ నోట్ రాసిస్తాం .. అని నమ్మించారు. అంతే.. ఒక్కొక్కరు పెట్టుబడి పెట్టడం ప్రారంభించారు. ఆ తర్వాత అనంతపురం నుంచి ఆ సంస్థ ప్రతినిధులు ముగ్గురు కళ్యాణదుర్గానికి వచ్చారు. ఆ ఉపాధ్యాయుల ఇళ్లల్లో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయులే నమ్మిపెట్టుబడులు పెట్టడంతో మిగిలిన వర్గాల వారు ఎగబడ్డారు. వేలాది మంది రూ.కోట్లు కట్టారు. ఆ సంస్థ యాప్‌లో సొమ్ము చూసుకుని ఊహల్లో తేలిపోయారు. నవంబరు 23న యాప్ స్తంభించి. ఆ సంస్థ బోర్డు తిప్పేసింది. దీంతో ఒక్క సారిగా కలకలం మొదలైంది. తమకు భరోసా ఇచ్చిన ఆ ఉపాధ్యాయుల ఇళ్ల వద్దకు బాధజతులు క్యూ కట్టారు. డబ్బులు కట్టిందేది మీకే కదా..? మా డబ్బులు మాకు ఇవ్వండి.. అని నిలదీశారు. దీంతో భయపడిన ఆ ఉపాధ్యాయులు.. బాధజతులందరినీ పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి ఫిర్యాదు చేయించారు. ఈ నెల ఒకటో తేదీ రాత్రి ఏకంగా 127 మంది సంతకాలు చేసి, తాము ఎంతెంత చెల్లించింది రాసి.. పోలీసులకు ఫిర్యాదు చేశారు. కళ్యాణదుర్గం నియోజకవర్గంలో 3వేల మందికి పైగా బాధితులు ఉన్నారని సమాచారం. వీరి నుంచి రూ.40 కోట్లకుపైగా వసూలు చేశారని తెలిసింది. ఇలా ఎరవేశారు.. స్కీమ్-1 : సంకల్ప్ సిద్ది మార్ట్‌లో రూ.1000 డిపాజిట్ చేస్తే..

ఈ రోజు రూ.10 కమిషన, నెలలోపు రూ.300 విలువ చేసే కిరణం సరుకులు ఆన్‌లైన ద్వారా పొందవచ్చు. స్కీమ్-2 : రూ.లక్ష డిపాజిట్ చేస్తే రోజుకు రూ.1000 ప్రకారం 300 రోజుల్లో రూ.3 లక్షలు ఇస్తామన్నారు.



తన ఖాతా ద్వారా సభ్యులకు చేర్పిస్తే.. అదనంగా కమిషన్ జమా అవుతుంది. స్కీమ్-3 : రూ.లక్ష చెల్లిస్తే రూ.లక్ష విలువైన బంగారం ఇస్తామన్నారు. దీంతోపాటు రోజుకు రూ.100 చొప్పున 300 రోజులు రూ.30వేలు ఇస్తామని మొబైల్‌కు మేజ్‌లు పంపించారు.

స్కీమ్-4 : రూ.2.5 లక్షలు చెల్లిస్తే 25 ఎర్రచందనం మొక్కలతో కూడిన స్థలం ఇస్తామన్నారు.

దీంతో 15 ఏళ్లలో రూ.175 కోట్ల వస్తాయని నమ్మబలికారు. స్కీమ్-5 : రూ.5లోలు చెల్లిస్తే సెంటు స్థలం, 300 రోజుల తరువాత రూ.2.5 లక్షలు చెల్లిస్తామని చెప్పారు.

# కర్నూలులో నిర్వహించిన గర్జన సభ అట్టర్‌ఫ్లాప్

### పరిశ్రమలు ఏం తీసుకొచ్చావు జగన్మోహన్‌రెడ్డి- అనంతలో లా కాలేజ్ రద్దు చేస్తున్నారు

### - మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు




**అనంతపురం, డిసెంబర్ 5 ప్రభాతవార్త బ్యూరో:** కర్నూలులో ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహించిన రాయలసీమ గర్జన సభ అట్టర్‌ప్లాప్ అయింది. సభకు విద్యార్థులు, ప్రజలు వచ్చిన సభ ప్రారంభంకాకనే వెళ్లిపోయారని సభ చాలా చప్పగా సాగింది. రాయలసీమకు మూడున్నర సంవత్సరాల్లో ఏ ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదని రాయలసీమ ద్రోహి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని టిడిపి రాష్ట్ర పొలిట్‌బ్యూరో సభ్యులు , మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం అనంతపూర్‌నగరంలోని టిడిపి జిల్లాకార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ.. జగన్‌మోహన్‌రెడ్డి విధి విధానాలు సక్రమంగా లేవని గత ప్రభుత్వంలో చేసిన పథకాలకు నీరుగార్చి కొత్తపథకాలు అమలు చేస్తున్నానని చెబుతూ ప్రజలను మభ్య పెడుతున్నారన్నారు. టీడీపీలో అమలు చేసిన పథకాలకు వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి తూట్లు పొడిచారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ఒక నియంతలా, డిక్టేటర్‌లా వ్యవహరిస్తున్నారని హిట్లర్, ముసోలినిలా వ్యవహరించి చరిత్ర హీనుడుగా నిలిపోవాలన్నది జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యం న్నారు. ప్రజలకు మంచి చేసి, ప్రజలను మెప్పించి మంచి పరిపాలన దక్షులుగా పేరు తెచ్చుకోవాలి కానీ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా ఉండకూడదన్నారు. రాయలసీమ ప్రాంత వాసులైన తండ్రి కొడుకులు రాయలసీమకు ఏమి చేశారో చెప్పాలన్నారు. రాయలసీమ ప్రాంతానికి నందమూరి తారక రామారావు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. రామారావు మానస పుత్రిక అయిన హంద్రీనీవా తెలుగు గంగ ప్రాజెక్టులను తీసుకొచ్చారన్నారు. చంద్రబాబు నాయుడు హంద్రీనీవా పనులను పూర్తి చేసి రాయలసీమకు పుష్కలంగానీరు ఇవ్వడం జరిగిందన్నారు. గతంలో మద్రాస్ విడిపోయిన తర్వాత ఆంధ్రప్రదేశ్‌కు హైదరాబాద్ రాజధాని ఉన్నప్పుడు కర్నూలును రెండవ రాజధానిగా చేయాలని ఎందుకు రాజశేఖర్‌రెడ్డి అడగలేకపోయారని ప్రశ్నించారు. కర్నూలులో హైకోర్టు బెంచ్ పెడతామని జగన్‌మోహన్‌రెడ్డి చెప్పారని ఎవరు కాదన్నారని హైకోర్టు బెంచ్ కాకుండా హైకోర్టే పెట్టండని ఇందుకు తాము వ్యతిరేకులం కాదనాన్రు. అవసరమైతే సుప్రీంకోర్టు బెంచ్ కర్నూలుకు తీసుకువచ్చిన తమకు ఎటువంటి అభ్యంతరం లేదని తెలిపారు. జిల్లాలో గతంలో చంద్రబాబునాయుడు సారథ్యంలో కియా పరిశ్రమను అనంతకు తీసుకొస్తే ఆ పరిశ్రమలో దాదాపు 15వేలమంది నిరుద్యోగులు ఉపాధి పొందుతున్నారన్నారు. అమర్‌రాజాకంపెనీ తెలగాణాకు తరలి వెళ్తే ఆంధ్రకు చెందిన ముఖ్యమంత్రికానీ, మంత్రులు కానీ ఏ మి మాట్లాడకపోవడం దారుణమన్నారు. 9,500 కోట్లతో ఈ పరిశ్రమ ఏర్పాటు అయ్యేది. దీంతో 5వేల మంది నిరుద్యోగులుపాధి పొందేవారన్నారు. 160 కోట్లతో అనంతపూర్‌లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రినిర్మిస్తే అందులో దీర్ఘకాలిక వ్యాధులకు ట్రీట్‌మెంట్ అందకుండా, ఎటువంటి పరికరాలు లేకుండా సాధారణ ఆసుపత్రిలో వినియోగిస్తున్నారన్నారు. కర్నూలు సభకు ప్రజలను బస్సుల్లో బలవంతంగాతరలించాలని అయితే అక్కడికెళ్లిన ప్రజలు ఆ సమావేశంలో వారి ప్రసంగాలు వినకుండా విసుగు చెంది మధ్యలోనే వెళ్లిపోయారని అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ఎన్ని సభలు పెట్టినా ఎన్నిరోడ్‌షోలు చేసినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని వచ్చే ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలు తగిన గుణపాఠంచెబుతారని హెచ్చరించారు.




# జగన్మోహనరెడ్డి పాలనతో కొరవడిన ప్రశాంతత

### - టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, డిసెంబర్ 5, ప్రభాతవార్త :**ఆంధ్రప్రదేశ్‌లో ప్రజావ్యతిరేక విధానాలు, జగన్మోహనరెడ్డి నిరంకుశ నియంతృత్వపాలనలో ప్రజలు ఏఒక్కరూ ప్రశాంతంగా లేరని, ఇబ్బందులు పడుతూ ఇదేం ఖర్మ అంటూ వేదన చెందుతున్నారని టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం గౌరవరం గ్రామంలో సోమవారం సాయంత్రం జరిగిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజలను కలుసుకుంటూ వారి అభిప్రాయాలు సేకరిస్తూ, తెలుగుదేశం పార్టీ రూపొందించిన ఖర్మ పరిపాలన కరపత్రాలను పంచిపెట్టారు. ఈసందర్భంగా తాతయ్య మాట్లాడుతూ జగన్‌ను దించి చంద్రబాబును సిఎంగా చేయటం ద్వారానే వ్యవస్థలు పునర్జీవం చెందుతాయని, అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. బాబు రాకకోసం ప్రజలు నిరీక్షిస్తున్నారని పేర్కొన్నారు. కాగా మండల టిడిపి అధ్యక్షులు కట్టా వెంకటనరసింహారావు ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రీవెన్స్ సెల్ కో-కన్వీనర్ ముల్లంగి రామకృష్ణారెడ్డి, గ్రామ సర్పంచ్ ముత్తవరపు వెంకటేష్ పావని, వైస్‌ప్రెసిడెంట్ పఠాన్ లాల్బి, కృష్ణాజిల్లా విజయడైరీ డైరెక్టర్ దుగ్గిరాల మహేష్‌బాబు, సాధినీడి శేగిరిరావు, మైనేని గోవర్ధన్, బుజ్జిబాబు, రమేష్, శ్రీనివాస్, షేక్ జానా భాషా, జి శ్రీనివాసరావు, కె నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఇదేం ఖర్మ బిసిలకు నినాదంతో ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట తహసీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం తెలుగుదేశం పార్టీ బిసి నాయకులు నిరసన వ్యక్తంచేశారు. తొలుత రెవిన్యూ కార్యాలయంలో అధికారులకు ఈమేరకు వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా బిసి నేతలు కన్నెబోయిన రామలక్ష్మి, మేకా వెంకటేశ్వర్లు తదితరులు మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో 50 శాతానికి పైబడిన జనాభా కలిగివున్న బిసిలకు గత మూడున్నరేండ్లుగా తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆందోళన వ్యక్తంచేశారు. చేతివృత్తులు, కులవృత్తులు చేసుకునే వారి అభివృద్ధి మృగ్యమైపోయిందని వాపోయారు. కార్యక్రమంలో బిసి నాయకులు కర్రి చిన్నా, పేరం సైదేశ్వరరావు, సయ్యద్ అన్వర్, పల్లెపు శివరామ్, సంగెపు బుజ్జిబాబు, దుడకా కోటేశ్వరరావు, ఇర్రి నరసింహారావు, గొట్టె నాగరాజు, కొరకూటి సైదులు, బేతు ప్రభాకర్, షేక్ అక్బర్, బశోజు, శశి, దెందుకూరి సురేష్, ఆళ్ళ వీరబాబు తదితరులు పాల్గొన్నారు. జగ్గయ్యపేట పట్టణంలో శ్రీరాం తాతయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నక్యాంటీన్ సోమవారం నాటికి 132 రోజులుగా నిత్యం పేదలు, కార్మికులు, వలస ఉద్యోగులు, కాలేజీ విద్యార్థులకు ఆకలి తీరుస్తోంది. మద్దుల ధనుష్, స్నేహమౌలిక, నాగప్రవీణ్, అన్నపూర్ణల వితరణతో అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు.

# కొత్త వైద్య కళాశాలల నిర్మాణానికి కేంద్ర సహకారం తోడైతే మరిన్ని అద్భుతాలు

### రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని

**సచివాలయం. డిసెంబర్ 5. ప్రభాతవార్త.** ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా నిర్మిస్తున్న 17 మెడికల్ కళాశాలలకు కేంద్ర ప్రభుత్వ సహకారంతో పాటు ఆర్థిక సాయం అందజేయాలని కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ మన్సూక్ మాండవీయను న్యూఢిల్లీలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని కలిసి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖకు సంబంధించిన పలు అంశాలుపై చరి ్చంచటంతో పాటు పలు అంశాలపై కేంద్ర మం త్రికి వినతి పత్రాలు అందించారు. ఈ సందర్భంగా మం త్రి రజని మాట్లాడుతూ గతంలో 13 జిల్లాలుగా ఉన్న ఏపీ ఇప్పుడు 26 జిల్లాలుగా రూపాంతరం చెందిందని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అద్భుత పరిపాలనతో దూసుకుపోతున్నారన్నారు. ఏపీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ముఖ్యంగా వైద్య ఆరోగ్యశాఖలో తమ సీఎం జగన్ ఎన్నో విప్లవాత్మ మార్పులు తీసుకొచ్చారన్నారు. సీఎం జగన్ చేస్తున్న గొప్ప పరిపాలనకు కేంద్రం చొరవ కూడా తోడైతే తాము మరింత అద్భుతాలు చేసి చూపిస్తామన్నారు. పాడేరు, మచిలీపట్నం, పిడుగురాళ్లలో మెడికల్ కళాశాలలు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతులు వచ్చాయని, ఇప్పుడు ఈ మూడు చోట్ల కళాశాలల నిర్మాణ పనులు వేగంగా జరుగు తున్నాయని తెలిపారు. ప్రతి జిల్లాల్లోనూ కనీసం ఒక ప్రభుత్వ మెడికల్ కాళాశాల ఉండేలా సీఎం జగన్ చర్యలు తీసుకుంటు న్నారన్నారు. ఫ్యామిలీ డాక్టర్ విధానాని ్న రాష్ట్రంలో అమలు చేస్తున్నామన్నారు. వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌ల గురించి కేంద్ర మంత్రికి వివరించారు. ఒక్క వైద ్య రంగంలోనే ఏకంగా 46 వేల నియామకాలను చేపట్టినట్లు వెల్లడించారు. 16 వేల కోట్ల రూపాయిలతో రాష్ట్రంలోని ఆస్పత్రులను అభివృద్ధి చేస్తున్నామన్నారు.

### బిసిలకు చంద్రబాబు చేసిందేమీ లేదు

# జయహో బిసి నినాదం చంద్రబాబు అబ్బసొత్తు కాదు

### వైఎస్సార్సీ ఎంపి విజయసాయిరెడ్డి



**విజయవాడ,డిసెంబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మూడున్నర ఏళ్ళ కాలంలో బీసీలకు అన్నివిధాలుగా మేలు జరిగిందని పార్టీ కాష్ట్ర కో ఆర్డినేటర్ ఎంపి విజయసాయిరెడ్డి అన్నారు.విజయవాడ ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో ఈ నెల 7 న నిర్వహించనున్న జయహో బిసి మహాసభ ఏర్పాట్లును బిసి సభ కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు,ఎంపి విజయసాయిరెడ్డి,రాష్ట్ర మంత్రులు బొత్సా సత్యన్నారాయణ,కారుమూరి నాగేశ్వరరావు సభ ఏర్పాట్లను పరిశీలించిన వారిలో మంత్రులు చందుబోయిన వేణుగోపాల్,ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ తలశిల రఘురాం తదితరులు పరిశీలించారు.అనంతరం వారు మీడియాతో మాట్లాడారు.విజయసాయిరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు బీసీలకు చేసింది సున్నా..నిజానికి చంద్రబాబు తన 14 ఏళ్ళ ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలంలో బీసీలకు చేసింది ఏమిలేదని చెప్పారు.మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత బీసీలకు అన్ని విధాల మేలు జరిగిందన్నారు.గతంలో వైఎస్సార్ సీపీ తరపున ఏలూరు బిసి బహిరంగ సభలో బిసి డిక్లరేషన్‌లో ఏమైతే చెప్పామో అందులో ఉన్నటువంటి అంశాలను అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కి దక్కుతుందన్నారు.రాబోయే కాలంలో కూడా బీసీలే వెన్నుముకగా మా ప్రతి అడుగు ఉంటుందని తెలిపారు.వైసీపీ అధికారంలోకి వచ్చాక 56 బీసీ కులాలకు సామాజిక వర్గాల పరంగా కార్పోరేషన్లు ఏర్పాటు చేసామన్నారు.సిఎం జగన్ బీసీ ఎస్సీ,ఎస్టీ మైనార్టీ వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కష్ట పడుతుంటే చంద్రబాబు ఇప్పుడొచ్చి మేం కూడా గతంలో చేసామని కొందరు చెప్పుకోవటం హాస్యస్పదంగా ఉందన్నారు.కార్యక్రమంలో డిప్యూటి సిఎం బూడి ముత్యాలనాయుడు,మంత్రి కారుమూరు వెంకట నాగేశ్వరరావు,బిసి బిభాగం రాష్ట్ర అద్యక్షుడు ఎంఎల్‌సి జంగా కృష్ణమూర్తి,లేళ్ళ అప్పిరెడ్డి,పోతుల సునీత,విద్యాశాఖ సలహాదారుడు అల్లూరు సాంబశివరావు,గంజి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే పరిసరాల్లో చిరుతసంచారం

### - అప్రమత్తమైన అధికార యంత్రాంగం

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 5 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ ప్రధాన కేంద్రంలోని విద్యుత్ లోకో షెడ్ పరిసర ప్రాంతంలో సంచరిస్తున్న చిరుతపులిని సోమవారం రాత్రి గుంతకల్లు రైల్వే డీజిల్ షెడ్‌లో నపిచేస్తున్న కార్మికుడు గుర్తించిపై అధికారులకు సమాచారం అందించాడు. గుంతకల్లు రైల్వే డివిజన్‌లో కొత్తగా నిర్మించిన విద్యుత్ లోకో షెడ్ ప్రాంతంలోను, నంచెర్ల, నెమ్‌కల్లు, మొలగవల్లి, ఆస్పరీ, బంటనహాళ్ళ, బేవినహాళ్, మల్లప్ప గేట్, మద్దికెర, తుగ్గలి, కొనగొండ్ల, వజ్రకరూరు తదితర ప్రాంతాల్లో జింకలు ఉన్న విషయం తెలిసిందే. చిరుతలకు ఆహారం లభించని పక్షంలో చిరుతలు ఆహార సేకరణ నిమిత్తం జంకలను వేటాడేందుకై ఈప్రాంతంలో అడపాదడపా సంచరించడం జరుగుతుంది. ప్రస్తుతం గుంతకల్లు రైల్వే డీజిల్ షెడ్‌లో పనిచేస్తున్న ఓ కార్మికుడు చిరుతను గుర్తించిపై అధికారులకు సమాచారం అం దించారు. దీంతో అప్రమత్తమైన డీజిల్ షెడ్ సీనియర్ డిఎంఇ మంగాచార్యులు తన అధికార యంత్రాంగంతో డీజిల్ షెడ్‌లోనే ఉండి ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ సిబ్బందికి మనోధైర్యాన్ని కల్పిస్తున్నారు. ఇందులో భాగంగా రైల్వే వర్గాలతోపాటు, రాష్ట్ర ప్రభుత్వ అటవీశాఖ అధికారులకు సైతం సమాచారం అందించి అప్రమత్తం చేశారు.

